
క్రైస్తవ మాసపత్రిక
కృపా వాక్యము
www.preachers trainingschool.in
మార్చి
2025

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .

1. క్రీస్తు ఒకే కాలమందు మానవుడును దేవుడునునై యున్నాను - కె.జి. కుమార్

2. క్రీస్తు శరీరమే దేవునియొక్క రాజ్యము - పి. చంద్రశేఖర్

3. నీవు ఏ సంబంధివి? - డి. శ్రీధరరావు

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 137 - కె. సంధ్యారాణి

5. పాప స్వభావము - Nature of Sin - కె.జి. కుమార్

**OWNERSHIP INFORMATION:**

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711
రవీంద్రనగర్, తూరంగి
కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125
Email: kedarisetti_2000@yahoo.com
Website: www.preacherstrainingschool.in

# క్రైస్తవవార్త

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 | మార్చి 2025 | సంచిక 3


## క్రీస్తు ఒకే కాలమందు మానవుడును దేవుడునునై యున్నాడు

యోహా. 1:14

అవును క్రైస్తవ విశ్వాసములో క్రీస్తు పరిపూర్ణమైన మానవుడు. పరిపూర్ణమైన దేవుడు దీనినే Hypostatic Union అందురు అనగా క్రైస్తవ మతశాస్త్రము వర్ణింపబడిన దైవత్వము మరియు మానవత్వ స్వభావము. ఇది Orthodax (ప్రామాణికమైన) క్రైస్తవ్యముయొక్క Tenet (మతసిద్ధాంతము).

1) Hypostalic Union (భిన్నమైన కలయిక) నిర్వచనము ఆయన పరిపూర్ణ మానవుడు, పరిపూర్ణ దేవుడు.

2) Hypostalic అను పదం గ్రీకు భాషలో Hypostasis అనగా subsistence (ఉన్న) or Individual existence

3) Hypostatic ఈ (భిన్నమైన కలయిక) ఏమి బోధించుచున్నదనగా యేసు ఒకే వ్యక్తి అయితే ఆయన రెండు పరిపూర్ణ స్వభావములు కలిగినవాడు అనగా ఒక పూర్ణ మానవుడు ఇంకొకటి పూర్ణ దేవుడు.

4) క్రైస్తవ సిద్ధాంతము ఏమి బోధించుచున్నదనగా రక్షణ అనునది ఒక సిద్ధాంతపరమైన విశ్వాసము ఏమనగా యేసు పరిపూర్ణ మానవుడు ఎందుకనగా ఆయన దైవత్వపు లక్షణములు మానవునితో పంచుకొనుటకు.

5) హైపోస్టాటిక్ యూనియన్ (భిన్నమైన కలయిక) అనేది క్రిస్టియన్ థియాలజీలో

ఒక సాంకేతిక పదము. ఇది ఒక హైపోస్టాసిస్‌యే. వ్యక్తిగత వ్యక్తిత్వములో క్రీస్తుయొక్క మానవత్వము మరియు దైవత్వముయొక్క ఐక్యతకు వివరించడానికి ప్రధాన స్రవంతి క్రిస్టాలజీలో ఉపయోగించబడినది.

6) అత్యంత ప్రాధమికపరముగా హైపోస్టాటిక్ యూనియన్ భావన. యేసుక్రీస్తు పూర్తిగా దేవుడు మరియు పూర్తిగా మనిషి అని పేర్కొంది. యేసు ఏక కాలములో సంపూర్ణ దైవిక మరియు సంపూర్ణ మానవుడు. ఒకేసారి రెండు పూర్తి మరియు విభిన్న స్వభావాలను కలిగియుంటాడు.

7) యేసు 100కి 100 శాతము మానవుడు ఎందుకు కావాలి?

సరియైన సమాధానం ఏమనగా యేసు ఒక వ్యక్తిగా ఉండాలి తద్వారా ఆయన మనలను గుర్తించగలడు, మన స్థానములో బాధపడతాడు మరియు మన బలహీనతలో మనతో సమానుభూతి పొందగలడు.

8) దీనికి సమాధానము ఏమనగా దేవుని కోపాన్ని తీర్చడానికి మరియు మనకు నిజమైన నీతిని మరియు జీవితము భద్రపరచడానికి యేసు నిజంగా దేవుడై ఉండాలి.

9) బాధపడడానికి మరియు సానుభూతి చెందడానికి విమోచకుడు నిజముగా మానవుడై ఉండాలి.

10) సంతృప్తిపరచడానికి మరియు భద్రత కలిగించడానికి విమోచకుడు నిజముగా దైవికముగా నుండాలి.

నిజమైన మానవ స్వభావముయొక్క అవసరతను గుర్తించవలసి యున్నది. ఎందుకంటే పాపానికి శిక్ష శరీరము మరియు ఆత్మలో బాధ కలిగియుండాలి. ఇది మానవుడు మాత్రమే చేయగలడు. హెబ్రీ 2:14, యోహా. 12:27

యేసు మన స్వభావాన్ని పంచుకోవటమే కాకుండా పతనము అనుభవములో మనతో కూడా గుర్తించవలసి యున్నది. హెబ్రీ 2:17-18

మానవజాతికి కష్టాల గురించి ప్రయోగాత్మక జ్ఞానము కలిగిఉండి అన్ని శోధనలకంటే ఉన్నతమైన నిజమైన మానవ మధ్యవర్తి మాత్రమే మానవుని అన్ని అనుభవాలు పరీక్షలు, శోధనలలోనికి సానుభూతితో ప్రవేశింపగలడు. హెబ్రీ 2:17,18, 4:15-5:2. మరియు తన్ను వెంబడించువారికి పరిపూర్ణ మానవ ఉదాహరణగా ఉండగలడు. మత్త. 11:29, మార్కు 10:39, యోహా. 13:13-15, ఫిలి. 2:5-8, హెబ్రీ 12:2-4, 1 పేతు. 2:21.

యేసు మన స్వభావాన్ని పంచుకోవటమే గాకుండా తన (మరణము) అనుభవాలలో మనతో గుర్తించవలసివచ్చింది. హెబ్రీ. 2:17-18. అయితే మనతో గుర్తింపు క్రీస్తు స్వయముగా పాపము చేయకపోవటము చాలా అవసరము. లేకపోతే మన పాపానికి ఆయన పరిహారము చెల్లించలేడు.

మానవ జాతి కష్టాలు గురించి ప్రయోగాత్మక జ్ఞానము కలిగిఉన్న మరియు అన్ని శోధనలకంటే ఉన్నతముగా ఎదిగిన అటువంటి నిజమైన మానవ మధ్యవర్తి మాత్రమే మానవున్ని అన్ని అనుభవాలు పరీక్షలు మరియు శోధనలలోకి సానుభూతితో ప్రవేశించగలడు. హెబ్రీ 2:17-18, 4:15-5:2. మరియు తన అనుచరులకు పూర్తిగా మానవ ఉదాహరణగా ఉండగలడు. మత్త. 11:29, మార్కు10:39, యోహా. 13:13-15, ఫిలి. 2:5-8, హెబ్రీ 12:2-4, 1 పేతు. 2:21.

## క్రీస్తు శరీరమే దేవునియొక్క రాజ్యము

**(Christ body is the God's Kingdom)**

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు చేయుచున్నాను. మార్చి 5-7 తేదీలలో పి.టి.స్కూల్ ద్వారా జరిగిన 34వ ఉపన్యాస కూడికలు ఎంతో వైభవముగా, వీనులవిందుగా మన ప్రియతమ నాయకులు డా॥ కె.జి.కుమార్‌గారి ఆధ్వర్యమున మరియు తూరంగి క్రీస్తు సంఘము ద్వారా ఘనముగా జరిపించిన దేవదేవునికి నా కృతజ్ఞతలు. సంఘము క్రీస్తు శరీరమని చెప్పినప్పుడు సంఘము క్రీస్తుయొక్క భౌతిక శరీరము అని గాని, మహిమా శరీరమని గాని కాదు. సంఘము మానవ శరీరముతో పోల్చి చెప్పబడెను. మానవ శరీరమునకు ఒకే శిరస్సు శరీరములో అనేకమైన అవయవములు ఉన్నవి. "ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములై యున్నాము" (రోమా 12:4-5). శరీరమొక్కటే అనగా సంఘము ఒక్కటే (ఎఫె. 4:4). "మరియు సమస్తమును

ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది" (ఎఫె. 1:22-23). సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు (కొల. 1:18). సంఘమునకు శిరస్సు యేసుక్రీస్తు తప్ప మరెవ్వరు లేరు. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నాడు. క్రీస్తు శరీరమునకు రక్షకుడై యున్నాడు" అని పౌలు వ్రాశాడు (ఎఫె. 5:23-25). క్రీస్తు చేసిన గొప్ప త్యాగమునుబట్టి క్రీస్తు సంఘమును నడిపించే హక్కు గలవాడై యున్నాడు. "ఇప్పుడు మీ కొరకు నేను అనుభవించుచున్న శ్రమలయందు సంతోషించుచు, సంఘము అను ఆయన శరీరము కొరకు క్రీస్తు పడిన పాట్లలో కొదువైనవాటియందు నావంతు శరీరమందు సంపూర్ణము చేయుచున్నాను (కొల. 1:24). క్రీస్తు రక్తముతో కొనబడిన సంఘము (అపొ.కా. 20:28). "ఆయన సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్క్రియలయందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్ను తానే మనకొరకు అర్పించుకొనెను (తీతు 2:14). "అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహా. 1:7).

**క్రీస్తు శరీరమనే సంఘము-రాజ్యం ఒక్కటే (మత్త. 16:18-19):-** "మరియు నీవు పేతురువు ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోకద్వారములు దానియెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను. పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు నీకిచ్చెదను" అని పేతురుతో క్రీస్తు అన్నారు. నిర్మించేది సంఘము అయితే, దానిలో ప్రవేశించటానికి సంఘముయొక్క తాళపుచెవులు ఇవ్వాలి. కాని రాజ్యంయొక్క తాళంచెవులు ఇస్తానని ప్రభువు చెప్పారు. అంటే రాజ్యం-సంఘము ఒక్కటే అని మనము గ్రహించాలి.

రాజ్యము అను మాట "బసిలేయా" అను గ్రీకు పదము నుండి ఉద్భవించెను. దీని అర్థమేమనగా పాలన, పరిపాలన, ఏలుబడి, స్వామ్యం, ప్రభుత్వము. క్రీస్తు పాలనే క్రీస్తు రాజ్యము; క్రీస్తు రాజ్యమే క్రీస్తు సంఘము. ఒక రాజునకు రాజ్యం కావాలి, అతడు పరిపాలించుటకు రాజ్యపౌరులు అవసరము. వారిని న్యాయముగా పాలించుటకు రాజ్యాంగము అవసరము.

రాజ్యము-సంఘము (కొల. 1:18, ఎఫె. 1:23)
రాజు-క్రీస్తు (1 తిమో. 6:15, ప్రక. 19:16)
రాజ్యనివాసులు-క్రైస్తవులు (ప్రక. 1:6, 5:10, 1 పేతు. 2:9)
రాజ్యాంగము-క్రొత్త నిబంధన (యిర్మీ. 31:31)

**రాజ్యము గూర్చిన ప్రవచనములు** "యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు-రాబోవు దినములలో నేను దావీదునకు నీతి చిగురును పుట్టించెదను; అతడు రాజై పరిపాలన చేయును, అతడు వివేకముగా నడుచుకొనుచు కార్యము జరిగించును, భూమిమీద నీతి న్యాయములను జరిగించును" (యిర్మీ. 23:5, 33:15). "సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా చిగురు అను ఒకడు కలడు; అతడు తన స్థలములో నుండి చిగుర్చును, అతడు యెహోవా ఆలయము కట్టును; అతడు ఘనత వహించుకొని సింహాసనాసీనుడై యేలును, సింహాసీనుడై అతడు యాజకత్వము చేయును .... (జెక. 6:12). ఆ రాజుల కాలములలో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నటికిని నాశనము కలుగదు, రాజ్యము దాని పొందినవారికి గాక మరెవరికిని చెందదు; అది ముందు చెప్పిన రాజ్యములన్నిటిని పగులగొట్టి నిర్మూలము చేయును గాని అది యుగములవరకు నిలుచును" (దాని. 2:44, 7:27, యెష. 2:2-4, 9:6-7).

**దానియేలు 2వ అధ్యాయములోని నాలుగు గొప్ప సామ్రాజ్యములు (దాని. 2:44)**

1. శిరస్సు-మేలిమి బంగారము-బబులోను సామ్రాజ్యం క్రీ.పూ. 606-537 (దాని. 2:38)
2. భుజములు, రొమ్ము-వెండి-మాదీపారసీక సామ్రాజ్యాలు క్రీ.పూ. 536-331 (దాని. 2:39)
3. ఉదరం, తొడలు-ఇత్తడి-గ్రీకు సామ్రాజ్యము క్రీ.పూ. 330-146 (దాని. 2:39)
4. మోకాళ్ళు, పాదాలు-ఇనుము, మట్టి-రోమా సామ్రాజ్యం క్రీ.పూ. 146-476 క్రీ.శ. (దాని. 2:40)

**యూదులు తమ రాజు కొరకు నిరీక్షణ:-** యూదులు మెస్సీయా వచ్చి రోమా సామ్రాజ్యమును కూల్చి తమ కొరకు ఒక రాజ్యాన్ని స్థాపించునని నిరీక్షించిరి. యూదులు తమ రాజు దర్జాగా, ఠీవిగా, రాజసంతో, ఆర్భాటముతో యుద్ధసన్నద్ధుడైన

రాజువలె అశ్వంపై స్వారీచేస్తూ వస్తాడని భావించారు కాని ఆయన వినయంగా, దీనునిగా, సమాధానకర్తగా/రాజుగా గాడిద పిల్లపై కూర్చొని యెరూషలేము నగరంలోనికి ప్రవేశించాడు. రాచరిక మర్యాదకు విరుద్ధంగా, గాడిదపై ప్రయాణించడము అనేది మానవ ఉద్దేశ్యం కాదు ఇది దేవుని ఉద్దేశ్యము. ఇది ప్రభువుయొక్క నిరాడంబరత్వమునకు సూచనగా ఉన్నది. పూర్వం యుద్ధములో జయించిన రాజులు తెల్లటి గుఱ్ఱంపై స్వారీచేస్తూ నగరంలోనికి ప్రవేశించేవారు. కాని క్రీస్తు డాబు దర్పములు లేకుండా గాడిదపై పట్టణములో ప్రవేశించెను. "సీయోను నివాసులారా, బహుగా సంతోషించుడి; యెరూషలేము నివాసులారా, ఉల్లాసముగా ఉండుడి; నీ రాజు నీతిపరుడును రక్షణగలవాడును దీనుడునై, గాడిదను గాడిద పిల్లను ఎక్కి నీ యొద్దకు వచ్చుచున్నాడు" (జెక. 9:9, నెరవేర్పు. మత్త. 21:5, యెష. 11:1).

క్రీస్తు రాజ్యము విషయములో ప్రస్తుత పరిస్థితులలో కొంచెం గందరగోళముగా ఉన్నది. క్రీస్తు ఒక లౌకిక రాజ్యాన్ని స్థాపిస్తారు అని యూదులు తలంచిరి. క్రీస్తు పునరుత్థానుడైన తరువాత ఆయన శిష్యులు కలసివచ్చి-"ప్రభువా ఈ కాలమందు ఇశ్రాయేలుకు రాజ్యం మరల అనుగ్రహిస్తారా అని అడిగి (అపొ.కా. 1:6-7) ఇశ్రాయేలీయులకు భౌతిక రాజ్యం తిరిగి స్థాపింపబడుతుంది అని వారు తలంచిరి. అందుకు ఆయన కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు; వాటిని తెలిసికొనుట మీ పని కాదు" అని చెప్పెను (అపొ.కా. 1:6-7). "దేవుని రాజ్యము ఎప్పుడు వచ్చునని పరిసయ్యులు ఆయననడిగినప్పుడు ఆయన దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని అదిగో అక్కడనని చెప్పవీలుపడదని వారికి ఉత్తరమిచ్చెను" (లూకా 17:20-21).

"దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది" (రోమా 14:17). యేసు-నా రాజ్యము ఈలోకసంబంధమైనది కాదు; నా రాజ్యము ఈలోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను. అందుకు పిలాతు-నీవు రాజువా? అని ఆయనను

అడుగగా యేసు-నీవన్నట్టు నేను రాజునే (యోహా. 18:36-37) అనెను. రాజుగా చేయుటకు వారు వచ్చి తన్ను బలవంతముగా పట్టుకొనబోవుచున్నారని యేసు యెరిగి, మరల కొండకు ఒంటరిగా వెళ్లెను (యోహా. 6:15).

**రాజ్యమను సంఘము శక్తితో స్థాపించబడింది:-** "ఇక్కడ నిలిచియున్నవారిలో కొందరు దేవుని రాజ్యము బలంతో వచ్చుట చూచువరకు మరణం రుచిచూడరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను" (మత్త. 16:28, మార్కు 9:1, లూకా 9:27). రాజ్యము ఇంకనూ స్థాపించబడియుండకపోతే ఆనాడు క్రీస్తు ఎవరితో ముఖాముఖిగా మాట్లాడారో వారిలో కొందరు ఇంకా బ్రతికిఉండాలి ఒకవేళ వారు బ్రతికియుంటే వారి వయస్సు 2025 సం॥ములు ఉండును.

1) దేవుని రాజ్యము సమీపించి యున్నదని బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించెను (మత్త. 3:1-2)
2) యేసుక్రీస్తు పరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించెను (మత్త. 4:17, మార్కు 1:15)
3) 12మంది శిష్యులు పరలోక రాజ్యము సమీపించి యున్నదని ప్రకటించిరి (మత్త. 10:1,7)
4) 70మంది శిష్యులు దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని ప్రకటించిరి (లూకా 10:1,9)
5) "నీ రాజ్యము వచ్చుగాక అని శిష్యులు ప్రార్థించిరి" (మత్త. 6:10)

ఈ రాజ్యము యెరూషలేములో పెంతుకోస్తు పండుగ దినమున 3వేల ప్రజలతో స్థాపించబడెను. ఈ రాజ్యము నిత్యరాజ్యము దీనికి నాశనము కలుగదు (హెబ్రీ 12:18-28, దాని. 2:44-45). సంఘములోను రాజ్యములోను ఉండువారు క్రీస్తుయొక్క రక్తముచే కొనబడినవారే (అపొ.కా. 20:28, ప్రక. 5:9-10). ప్రియనేస్తమా నీవు ఇట్టి రాజ్యములో ప్రవేశింపగోరినచో వాక్యమును విని, విశ్వసించి మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము. అప్పుడు యేసు రక్తము ప్రతి పాపము నుండి మిమ్మును కడిగి పవిత్రులనుగా చేసి ఆయన నిత్యరాజ్యములో నిన్ను చేర్చి సంరక్షించును. మీకందరికి నా వందనములు.

# "నీవు ఏ సంబంధివి"

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవచనము:** గలతీ 5:24

ప్రభువునందు ప్రియులైన కృపావాక్యము పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. దేవుని మహాకృపనుబట్టి మార్చి నెలలో ఎప్పుడు జరుగుచున్నంత గొప్పగానే ఈ సంవత్సరము మరి ఘనముగా బైబిల్ లెక్చర్‌షిప్ జరిగినది. సహోదరులు డైరెక్టర్ కె.జి.కుమార్‌గారి ఆధ్వర్యములో గొప్ప ప్రసంగములు వక్తలు ప్రకటించిరి. అనేకులు ఈ సభలకు హాజరై ఎంతో మేలు పొందిరి. ఆత్మీయముగా బలపర్చబడిరి మరియు 8గురు బాప్తిస్మము పొందిరి. ఇంత ఘనముగా మీటింగ్స్ జరగడానికి కారకులు కె.జి.సార్‌కి ప్రత్యేక వందనములు. దేవాది దేవునికి కృతజ్ఞతాస్తుతులు.

నేటి సంచికలో పాఠమును గూర్చి ఆలోచన చేసినప్పుడు మనము ఈ లోకములో ఏ సంబంధివిగా ఉంటున్నాము, ఏలా జీవిస్తున్నాము. బైబిల్‌లో అనేక రకములైన సంబంధులు ఉన్నారు నీవు వారిలో ఎవరిని పోలియున్నావు, క్రింది వాక్యములను గ్రహించి మనకు మనము స్వపరీక్ష చేసుకోవాలని ప్రభువునందు కోరుచున్నాము.

1) **శరీర సంబంధులు (రోమా 8:5,7,12):** వీరు శరీరసంబంధమైన విషయములపై మనస్సుంతురు. ఏమి తిందుమో, ఏమి త్రాగుదుమో, ఏమి ధరించుకుందుమో అని ఆలోచన కలిగిఉంటారు. వీరు శరీరాశ, నేత్రాశ, జీవపుడంభములు కలిగిఉంటారు (1 యోహా. 2:15, ఎఫె. 2:3, రోమా 8:13, లూకా 16:8). శరీరకార్యములు జరిగింతురు (గల. 5:19-21). క్రైస్తవుడు శరీరాశలను విసర్జించాలి, శరీర సంబంధిగా ప్రవర్తించరాదు (2 పేతు. 2:9, 1 పేతు. 2:11, యూదా 1:7).

2) **ప్రకృతి సంబంధులు:** వీరు ప్రతి చెట్టును, పుట్టను, సూర్యుడు, చంద్రుడు రాతితో చేయబడిన ప్రకృతి సంబంధమైన ప్రతిదానిని నమ్ముదురు, పూజింతురు, దేవుళ్ళుగా భావింతురు (1 కొరి. 2:14, 3:4, యోహా. 8:23, 47బి). ప్రకృతి సంబంధమైన వాటిపైన దృష్టించుదురు. దేవుని విషయములు వీరికి నచ్చవు కనుక దేవుని విషయములు నమ్మరు (1 కొరి. 15:44-46, 1 యోహా. 4:15, అపొ.కా. 17:29).

3) **<u>భూసంబంధులు</u>:** వీరు భూసంబంధమైన విషయములను గూర్చి ఆస్తిపాస్తులపై ధ్యాస ఉంచుదురు, చింతింతురు. బంగారము, వెండి, ధనము, క్షయ వస్తువుల విషయమై విచారము కలిగిఉంటారు (యాకో. 3:15, యూదా 1:19). వీరిని లోకసంబంధులు అని కూడా అంటారు (యోహా. 8:23).

4) **<u>సున్నతి సంబంధులు</u>:** వీరిని యూదులనియు, ఇశ్రాయేలీయులు అనియు పిలుచుదురు. వీరు ధర్మశాస్త్రమును అందలి ఆజ్ఞలను పాఠింతురు. క్రీస్తును గూర్చి విషయములను నమ్మరు పాటించరు వాటికి లోబడరు (తీతు 1:10, రోమా 4:14, యోహా. 7:22). వారు అవిధేయులును, వదరుబోతులు, మోసపుచ్చువారునై యున్నారు. కనుక క్రైస్తవులు అయినవారు సున్నతి సంబంధులవలే ప్రవర్తింపరాదు.

5) **<u>ఆత్మసంబంధులు</u>:** వీరు ఆత్మీయ విషయములపై దృష్టించుదురు. దేవుని మాట వింటారు (1 యోహా. 4:4, కొల. 3:1-3, యోహా. 14:1) వారు కలిగిఉన్న ప్రవర్తన విశ్వాసము, నీతి, భక్తి, యదార్థత మొదలైనవాటిని గుర్తించవచ్చును (యోహా. 8:47, 1 యోహా. 3:10). వీరు లోకసంబంధులు కానివారు (యోహా. 17:16, 15:19). వీరు దేవుని సంబంధులు, క్రీస్తు రాజ్యసంబంధులు, క్రీస్తువారు (1 యోహా. 4:6) వీరిని పరలోక సంబంధులు అనియు (1 కొరి. 15:48) అందురు. వెలుగు సంబంధులు అనియు (1 థెస్స. 5:5) దేవుని సంబంధులు అనియు చెప్పవచ్చును (1 యోహా. 4:4). ప్రతి మనుష్యుడు ఆత్మసంబంధిగా ఉండాలని ఆత్మీయ విషయములను నమ్మాలి అని ప్రభువు కోరుచున్నాడు. వీరు ఆత్మీయ ఫలములు ఫలింతురు (గల. 5:22).

6) **<u>అపవాది సంబంధులు</u>:** యోహా. 8:44 వీరు వారి తండ్రియైన అపవాది దురాశలను నెరవేర్చగోరుదురు. దుర్మార్గముతో నిండియుందురు (అపొ.కా. 13:10). అపవాదిచేత పీడింపబడుదురు (అపొ.కా. 10:38). పాపము చేయు ప్రతివాడు అపవాది సంబంధి (1 యోహా. 3:8,10). వెలుగుదూత వేషము వేసుకొని ఉంటారు (2 కొరి. 11:14). దుష్టత్వమును ప్రేమించి జరిగించువారు, అబద్ధమాడువారు వీరిని అపవాది సంబంధులు అనియు అందురు (ప్రక. 21:8).

ఈ పాఠము చదువుచున్న ప్రియమైనవారినందరిని కోరుచున్నదేమనగా నీవు ఏ సంబంధిగా ఉన్నావు? పైన తెలుపబడిన విధముగా నిన్ను నీవు ప్రశ్నించుకోవాలని, స్వపరీక్ష చేసుకోవాలని కోరుచున్నాను. నీవు ఇంకా ఆత్మసంబంధివిగా కాకపోతే తప్పకుండా వాక్యము విని, విశ్వసించి, మారుమనస్సు పొంది, యేసుక్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని బాప్తిస్మము పొందుము. అప్పుడు పాపములు క్షమింపబడినవాడివై ఆత్మసంబంధివిగా చేయబడుదువు. దేవుడు అట్టి కృపాభాగ్యమును అనుగ్రహించును గాన.

అందరికి వందనములు

***

## ఓ జీవన నేస్తమా జాగ్రత్త!-137

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు తెలియజేస్తున్నాను.

గుణవతియైన భార్య దొరుకుట అరుదు అట్టిది ముత్యముకంటె అమూల్యమైనది ఆమె పెనిమిటి ఆమెయందు నమ్మికయుంచును అతని లాభప్రాప్తికి వెలితి కలుగదు. ఆమె తాను బ్రదుకు దినములన్నియు అతనికి మేలు చేయును గాని కీడేమియు చేయదు (సామె 31:10-12).

ఇచ్చుట వివాహమైన స్త్రీలును మరియు యౌవ్వనస్తురాండ్లు కూడా గుణవతియైన భార్య ఎలాగున వుండాలో ఏ లక్షణములు కలిగి ఒక క్రైస్తవ స్త్రీ వుండాలో ఈ సామెతలు 31 అధ్యాయము చదివితే మనకు అర్ధమవుతుంది.

ముత్యము అనేది చాలా విలువైనది అది మనందరికి తెలుసు అయితే గుణవతియైన భార్య అంతకంటె విలువైనదిగా మనకు బైబిల్ గ్రంధం తెలియజేయుచున్నది. ఈమె భర్తయొక్క లాభప్రాప్తికి వెలితి కలుగదు. ఈమె తన భర్తకు నష్టం వచ్చేలా దుబారాగా డబ్బులు ఖర్చుపెట్టదు.

మరి ఈ రోజుల్లో చాలామంది స్త్రీలు గొప్పలకు పోయి, ఇతరులతో పోల్చుకొని

తమ భర్తలను అప్పులపాలు చేసేవారు చాలామంది వున్నారు.

ఇకపోతే భార్య ఎల్లప్పుడు కూడా భర్త క్షేమాన్ని కోరేదిగా వుండాలి. ఇచ్చట మనం గమనించినప్పుడు ఆమె తాను బ్రదుకు దినములన్నియు అతనికి మేలు చేయును గాని కీడేమియు చేయదు.

ప్రియసోదరీ ఈ దినాల్లో మనష్యులలో మానవత్వం చచ్చిపోయింది. సొంత భర్త అని కూడా చూడకుండా లోకాశలలో పడి స్త్రీలు లేక పరపురుషుల వ్యామోహంలో పడి తమ కన్న చిన్న బిడ్డలను, కట్టుకున్న భర్తని కూడా చంపుటను మనం నిత్యము పేపర్లలోను, టి.వి.ల లోను చూస్తున్నాము. ఇది చాలా నీచమైనది, దుష్టత్వము.

గృహములో స్త్రీ పాత్ర చాలా గొప్పది. ఆమె లేకపోతే ఎంతమంది పురుషులు ఇంటిలో వున్నప్పటికి ఆ ఇంటికి అందము, కళ రెండూ వుండవు. అలాంటి స్త్రీ దేవుడు తనకిచ్చిన బాధ్యతలను విస్మరించకుండా, చక్కగా జరిగించినప్పుడే ఆ కుటుంబము బాగుంటుంది.

కుటుంబములో తల్లి సరిగా వుంటే ఆమెను చూసి తన బిడ్డలు నేర్చుకుంటారు. ముఖ్యముగా ఆడపిల్లలు వివాహమైన తరువాత అత్తవారింటిలో ఎలాగున వుండాలో, తన భర్తతో ఎలాగున నడుచుకోవాలో వారికి అవగాహన వుంటుంది.

ఈ దినములలో వివాహముల తీరు మనం చూసినప్పుడు వివాహమై కనీసం 1 లేక 2 సంవత్సరములు గడవకముందే విడాకులు తీసుకుంటున్నారు. వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. దీనికి కారణం ఆడపిల్లల తల్లులే ప్రధాన కారణం. ఎందుకనగా క్రొత్తగా వివాహమైన దంపతులలో చిన్న చిన్న గొడవలు సహజమే. అది అందరికి తెలిసిన విషయమే. అయితే తల్లిగా తన కూతురికి నచ్చజెప్పి సర్దుకుపోవాలమ్మ అని చెప్పి కాపురం నిలబెట్టవలసిన తల్లే, నీకేం తక్కువమ్మా మాటంటే పడకు వచ్చేయి మన ఇంటికి అని చెప్పి గోరంత గొడవని కొండతలుగా చేసి వీరే వారి విడాకులకు కారణమవుతున్నారు. పిల్లల జీవితాలను నాశనం చేస్తున్నారు అనుటలో ఏ సందేహం లేదు.

కనుక ప్రియులారా ముందుగా తల్లులలోనే మార్పు రావాలి. నీకు వివాహము చేయవలసి వున్న ఒక కుమార్తె వున్నప్పుడు నీ నడవడిక మరి జాగ్రత్తగా చూసుకోవాలి.

నీ ప్రార్థనా జీవితమే కానీ, నీ గృహంలో నీవు నిర్వహించే పనులే కానీ నీ భర్తను గౌరవించే విధానంలో కానీ నీ బిడ్డలకు నీవు మాదిరిగా వుండాలి. వారు అనుకోవాలి. తల్లి అంటే ఒక స్త్రీ అంటే మా అమ్మలాగా వుండాలని, ఆమెను చూసి ఎన్నో నేర్చుకోవచ్చని వారు నీయందు అపారమైన నమ్మకము, ప్రేమ కలిగియుండులాగున నీ ప్రవర్తన వారియెదట మంచిదిగా వుండాలి.

పురుషుడు కేవలం సంపాదించుటయే ధ్యేయంగా పెట్టుకొంటాడు తన కుటుంబమునుకు మంచి భవిష్యత్‌ను ఇచ్చుట కొరకు. కానీ పురుషుడుయొక్క పరువు ప్రతిష్టలన్నియు కూడా భార్య చేతిలోనే వుంటుంది.

ఆమె పెనిమిటి దేశపు పెద్దలతో కూడ కూర్చుండును గవినియొద్ద పేరుగొనినవాడై యుండును (సామె 31:23).

ప్రియసోదరీ భర్త ఎంత సంపాదిస్తాడో దానిని బట్టి అతనికి గౌరవం ఉండదు కానీ భార్య ప్రవర్తనను బట్టే అతను నలుగురిలో తలెత్తుకొని తిరగలుగుతాడు.

యౌవ్వన బిడ్డలు మీ అందరికి ఇటువంటి గుణవంతురాలైన తల్లే వుండకపోవచ్చు, అది అందరికి సాధ్యపడదు. కనుక అటువంటివారు మీ తల్లినే కాక బైబిలు ఏమి చెబుతుందో దానిని వెంబడించి, దానిని నిత్యము ధ్యానించి, ప్రార్థనా పూర్వకముగా నీవు నీ భవిష్యత్‌ను గూర్చి దేవునియొద్ద విన్నవించుకొన్నప్పుడు , దేవుడే నీకు మంచి భర్తను ఇచ్చి, మంచి జ్ఞానమును ఇచ్చి నీ ఇంటిని ఎలాగున ఆత్మీయముగా కట్టుకోవాలో ఆయనే నీకు నేర్పిస్తాడని మరువరాదు.

ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందురు చాలామంది కుమార్తెలు పతివ్రతాధర్మము ననుసరించి యున్నారు గాని వారందరిని నీవు మించినదానవు అని ఆమె పెనిమిటి ఆమెను పొగడును (సామె 31:28,29).

# పాప స్వభావము -Nature of Sin

**మూలవాక్యము:**

ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసునందు నిత్యజీవము. రోమా 6:23

**ముఖ్యఉద్దేశ్యము:**

పాపము చేయువాడు దేవునికి విరోధి.

**ఉపోద్ఘాతము:**

క్రియలు, మాట, ఆలోచన. పాపసంబంధం. పాపము అనగా-దుష్కృతము, దుష్కృత

1) అనగా ఒకని ఆలోచన ఎల్లప్పుడు చెడ్డది. ఆది. 6:5
2) దీని ఫలితము మరణము. ఆది. 7:21
3) ఒక వ్యక్తి సాతానుకు దాసుడైనచో వాని వాకిట పాపము నిలచియుండును. ఆది. 4:7
4) యెహోవా దృష్టికి పాపమైనది రక్తము తినుట. 1 సమూ. 14:33

**చర్చనీయాంశము:**

I. ఏ వాటిని పాపముగా తలంతుము.

1) Pride అహంకారము నామవాచకము. యాకో. 4:6,10, సామె. 8:13, 11:2, 13:10, 16:15,18, 18:2, 21:4,24
2) Greed దురాశ, తృష్ణ, నామవాచకము. 1 తిమో. 6:6-10, హెబ్రీ 13:5, లూకా 12:13-21, సామె. 11:24, ప్రసంగి 5:10-13, యాకో. 5:1-3, 1 కొరి. 5:11, 1 తిమో. 6:17-18
3) Lust కామము, మోహము నామవాచకము. సామె. 6:25, 1 యోహా. 2:16, మత్త. 5:28, గల. 5:16, కొల. 3:5, 1 పేతు. 5:8, 2 తిమో. 2:22, 1 కొరి. 6:18, 1 పేతు. 2:11

4) Envy అసూయ, మత్సరము, నామవాచకము. సామె. 14:30, యాకో. 3:16, గల. 5:26, 1 కొరి. 13:4, సామె. 23:17, కీ. 37:1

5) Gluttony తిండిబోతు అదేలాపముగా తిండికోసము బ్రతుకును. సామె. 23:20-21,2, కీ. 78:18 తినువాడు దేవుని మహిమార్థమై తినుట. 1 కొరి. 10:31  కడుపును దేవునిగా చేసుకొనువాడు. ఫిలి. 3:18,19

6) Wrath ఉగ్రత - ఇది కోపోద్రేకము లేక కోపమునుండి పుట్టును. సామె. 15:1, రోమా 12:19, 13:4, యాకో. 1:20, ఎఫె. 4:24-27, సామె. 25:26, 1 యోహా. 4:18, యెహె. 25:17, జెక. 7:2, యోహా. 3:36

7) Sloth సోమరితనము, నామవాచకము. ప్రసంగి 10:18, సామె. 21:25, 18:9, సామె 13:4, సామె. 10:4, 19:24

8) Covetousness అత్యాశ-నామవాచకము, కొల. 3:5, నిర్గ. 20:17, 1 యోహా. 2:15-17, హెబ్రీ 13:5, లూకా 12:15-21, 1 తిమో. 6:5-10, ఎఫె. 5:5, ద్వితీ. 5:21

## II. పాపముయొక్క స్వభావము

ఎ) పాపమనునది సాధారణముగా గుర్తించబడుట

1) పాపసంబంధమైన ఎలాంటి పనియైనను సరే

2) పాపసంబంధముగా జన్మించు ఏ ఆలోచనైనా

3) పాపసంబంధమైన ఎలాంటి మాటయైనను ఇవి అన్నియు దుర్నీతి సంబంధమే

4) ఎలాంటి దుష్క్రియయే గాని స్వయంకృతమైన కోరికలు, సిగ్గుపరచు క్రియలు ఇతరులకు చెడుగును కోరుకొనుట.  ఇవన్నియు పాపము, పాపములే.

బి) మానవుడు పాపము చేయు నాలుగు విధములు గలవు

1) విశ్వాసమునకు బదులు-స్వయం సంవృద్ధి

2) లోబడుటకు లేక సమర్పించుటకు బదులు-స్వయం సంకల్పము

3) దాతృత్వమునకు బదులు-స్వయంతృప్తి ,కోరిక

4) వినయమునకు బదులు స్వనీతి, స్వధర్మము. స్వార్థమే అన్నిటికి మూలం

**ముగింపు:**

మానవుడు (క్రైస్తవుడు) స్వార్ధమును విడచిననాడే దేవునిలో ఎదగగలడు, రక్షణ జ్ఞానమును అభ్యాసము చేయగలడు, ఎంతకాలమైతే స్వార్ధమును తనలో వుంచుకొనునో అంతకాలము పాపిగా నుండును, అప్పుడు తన ప్రార్ధన దేవుడు మనస్కరించడు, దీవించడు పాపులను నాశనము కొరకు నడిపించును వారు విశాలమైన మార్గమును వారిముందు వుంచును. నీతిమంతుడు ఇరుకు మార్గమున నడచినను దేవుడు తనకు ఆశ్రయముగా నుండును (కీ. 118:5, 18:17-19). నీతిమంతునికి ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నదగినవి కావు (రోమా 8:18).

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు

విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన

**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

→ **నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్**

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు, అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

పెండ్లి అయినవారు, సంఘకాపరులు లేక సువార్తికులకు మాత్రమే

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## అందరికి నెలసరి స్టైఫండ్ రూ.600

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

స్థలము పరిమితము


ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**<u>గమనిక</u>** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి బుక్స్ కొనుక్కున్నట్లైతే రూ.750 అగును లేక ఈ దిగువ బ్యాంక్‌లో రూ.850 బుక్స్ కాస్ట్ + పోస్టేజ్‌కి పే చేసిన యెడల మిమ్ములను జాయిన్ చేసుకొని మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు.

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**
RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

**Phone Pay or Google Pay No. 9441754711**
**మరియు అడ్రస్ పంపించగలరు**

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము.